తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ గురువారం 14-03-2024 పేజీల్-12

### హుస్నాబాద్‌లో తాగునీటికోసం
# రూ.5 కోట్లు
### గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిచేసి సాగునీరు అందిస్తాం
### హుస్నాబాద్ పర్యటనలో మంత్రి పొన్నం వెల్లడి

సిద్దిపేట,మార్చి13: హుస్నాబాద్‌లో తాగునీటి కోసం రూ.5 కోట్లు కేటాయించామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడారు. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందించాలనేది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. 90 రోజుల్లోనే ఇచ్చిన హామీలను నెరవేర్తున్న ప్రభుత్వం తమది అని పేర్కొన్నారు.

మిగతా 2లో..

## కేసీఆర్ పాలనలో దక్షిణ తెలంగాణ ఎడారి

- మిషన్ భగీరథ పేరుచెప్పి ప్రజలకు మోసం
- డిండి, ఎస్ఎల్ బీసీ పూర్తిచేస్తే నీటిసమస్య ఉండేది కాదు
- నల్లగొండ పర్యటనలో కేసీఆర్ తీరుపై మండిపడ్డ కోమటిరెడ్డి

నల్గొండ,మార్చి13 : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని... ఊళ్లకు పోతే నీళ్ల సమస్యలతో కళ్ళలో నీళ్లు వస్తున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంచినీటి సమస్యను తీర్చకుండానే మిషన్ భగీరథ పేరుతో కెసిఆర్ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. డబ్బుల ఆశతో కేసీఆర్ అల్లుడు, కొడుకులు... హైదరాబాద్‌లో టానిక్ షాపులు, ఢిల్లీలో మందు షాపులు, కాళేశ్వరం పేరుతో దోపిడీ చేసి దక్షిణ తెలంగాణను నాశనం చేశారని విమర్శించారు. అందుకే రిజల్ట్ వచ్చిన రోజే కేసీఆర్ నడుము విరగ్గొట్టి దేవుడు శిక్ష వేశారన్నారు. డిండి, ఎస్ఎల్ బీసీ పూర్తి చేస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. రోజుకు నలుగురు పార్టీ మారుతుంటే బీఆర్ఎస్ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. కేసీఆర్

మిగతా 2లో..



### సంగంబండను త్వరలోనే
# పూర్తి చేస్తాం
## మంత్రులు ఉత్తమ్, భట్టిల ప్రకటన

నారాయణపేట,మార్చి13: మక్తల్ నుంచి వచ్చే అన్ని ప్రతిపాదనలను ఆమోదిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నారాయణ పేట జిల్లాలో మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పర్యటించారు. మక్తల్ మండలం సంగంబండ ప్రాజెక్టును మంత్రులు పరిశీలించారు. ప్రాజెక్టు లోలెవల్ కెనాల్ కాల్వ తవ్వకానికి అడ్డంకిపై ఆరా తీశారు. 400 మీటర్ల బండను మంత్రులు భట్టి, ఉత్తమ పరిశీలించారు. అనంతరం ఉత్తమ్ మాట్లాడారు. కనీవినీ ఎరుగని రీతిలో సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తామని, ఐదేళ్లలో పాలమూరు రంగారెడ్డి, భీమా, కోయల్‌సాగర్ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం ప్రజల కోసం కాదు అని పైసల కోసమే ప్రాజెక్టులు కట్టారని ధ్వజమెత్తారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టిస్తామని, అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. వంశీచంద్ రెడ్డి ఎంపి అయితే పాలమూరు మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు. పాలమూరు ప్రజల జీవితాల్లో వంశీచంద్‌రెడ్డి వెలుగులు నింపుతారని తెలిపారు. సంగంబండ శివాలయం, అంజనేయ స్వామి ఆలయంలో మంత్రులు ప్రత్యేక పూజలు చేశారు.

## కేసీఆర్ అత్యాశకు కాళేశ్వరం బలి

- అవినీతి అన్నారం, సుందిళ్లకు కూడా పాకింది
- వెన్నుముకలాంటి మేడిగడ్డ కుంగితే పన్నుతో పోలికా
- సమస్యను చిన్నదిగా చేయడం దుర్మార్గం
- కేసీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి పొంగులేటి

హైదరాబాద్,మార్చి13: ఒక పన్ను పాడైతే మిగతా అన్ని పళ్లు పీకేసుకుంటామా? ఎన్నికల్లో ప్రజలు అత్యాశకు పోయారా? ముఖ్యమంత్రి భాషపై కరీంనగర్ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు తప్పు అని తెలంగాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం అన్నారు. కేసీఆర్ చెప్పినట్లుగా పాడైంది పన్ను అయితే బాగుండేదని పొంగులేటి శ్రీనివాస్ అన్నారు. కానీ కేసిఆర్ అవినీతికి బలైంది కాళేశ్వరానికి వెన్నెముక లాంటి మేడిగడ్డ అని అన్నారు. మనిషికి

మిగతా 2లో..

# నిజామాబాద్‌లో పోటీకి ఎమ్మెల్సీ కవిత దూరం?



### ఇటు ఛాయలకు కూడా రాని కెసిఆర్ తనయ
### అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేసినా దక్కని ఫలితం
### నిజామాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థిపై తేలని వ్యవహారం

నిజామాబాద్,మార్చి13: పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్, బిజెపిలు పోటాపోటీగా అభ్యర్థులను ప్రకటించారు. బిఆర్ఎస్ మాత్రం మెల్లగా ప్రకటిస్తోంది. ఈ రెండు పార్టీలకు అధిష్టానం ఢిల్లీలో ఉండడంతో కాస్తా ఆలస్యం అవుతోంది. కానీ కెసిఆర్ తన అబ్యర్థులను ప్రకటించడంలో మాత్రం మీనమేషాలు లెక్కిస్తున్నారు. అసెంబ్లీకి మాత్రం ఏకంగా అభ్యర్థులను ప్రకటించిన జోరు..పార్లమెంట్ ఎన్నికల్లో కానరావడం లేదు. ఆచితూచి ప్రకటిస్తున్నారు. కొందరైతే వద్దు మొర్రో అంటున్నారు. ఈ క్రమంలో నిజామాబాద్ నుంచి ఎమ్మెల్సీ కవిత

మిగతా 2లో..

# నిజామాబాద్‌లో పోటీకి ఎమ్మెల్సీ కవిత దూరం?

మొదటిపేజీ తరువాయి..

పోటీ చేయదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఆమె స్థానంలో ఎవరు నిలబడతారన్నది కూడా సమాధానం లేదు. నిజామబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి ఎవరన్నది సస్పెన్స్‌గానే ఉంది. మొత్తంగా కెసిఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత పార్లమెంటు ఎన్నికల బరిలో ఉండటం లేదని స్పష్టమయింది. నిజామాబాద్ నుంచి 2014లో గెలిచిన కవిత.. 2019లో ఓడిపోయారు. ఈసారి అక్కడే పోటీ చేసేందుకు గతంలో సన్నాహాలు చేశారు. కానీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఒక్కసారిగా వెనుకడుగు వేశారని అర్థం అవుతోంది. ఇప్పుడు పోటీచేస్తే ఓటమి ఖాయమని ఆమె భావిస్తున్నారు. కాంగ్రెస్, బిజెపిల నుంచి పోటీ తట్టుకోవడం కష్టమనే వాదనలు ఉన్నాయి. అందుకే ఆమె ఎక్కడా పోటీ గురించి మాట్లాడటం లేదు. అంతే కాదు నిజామాబాద్ బీఆర్ఎస్ వ్యవహారాలు కూడా చూసుకోవడంలేదు. పూర్తిగా తన తెలంగాణ జాగృతి సంస్థ బలోపేతంపైనే దృష్టి పెట్టారు. తాను చేసే కార్యక్రమాలు పూర్తిగా జాగృతి పేరు మీదనే నిర్వహిస్తున్నారు. లోక్‌సభ సన్నాహక సమావేశాల్లో కూడా కవిత ఎక్కడా కనిపించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల దాడితో కాలక్షేపం చేస్తున్నారు. అందుకే లోక్ సభ ఎన్నికలకు సంబంధించి పార్టీ అధినేత నిర్వహించిన కీలక సమావేశాల్లో సైతం ఆమె కనిపించలేదు. కవిత పార్లమెంటు ఎన్నికల్లో నిలబడాలంటే ఆమె సొంత నియోజకవర్గంగా చెప్పుకునే నిజామాబాద్ నుండే బరిలో దిగుతారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ఆమె ఉమ్మడి నిజామాబాద్ లోనే ఎక్కువగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

కానీ అక్కడ 9 అసెంబ్లీ సెగ్మెంట్లకు గానూ కేవలం రెండు స్థానాల్లో మాత్రమే బీఆర్ఎస్ గెలిచింది. 2018 ఎన్నికల్లో 8 స్థానాల్లో గెలవగా, యల్లారెడ్డిలో కాంగ్రెస్ గెలిచింది. అనంతరం ఆ ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా గులాబీ గూటికి చేరారు.

కానీ ఈసారి కేవలం రెండు స్థానాలకే బీఆర్ఎస్ పరిమితం అయింది. 2018 ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవని బీజేపీ 3 సీట్లు, కాంగ్రెస్ 4 సీట్లు గెలుచుకుంది. అంతేకాదు కామారెడ్డిలో సీఎం అభ్యర్థులు కేసీఆర్, రేవంత్ రెడ్డిలు సైతం బీజేపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. నిజామాబాద్ కి పసుపు బోర్డు కేటాయించడంతో స్థానిక ఓటర్లలో బీజేపీపై విశ్వాసం పెరిగిందన్న అభిప్రాయం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి ఆ ప్రభావం పార్లమెంటు ఎన్నికల్లోనూ ఉంటుంది. దీంతో ఉమ్మడి నిజామాబాద్ వ్యాప్తంగా పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యనే ఉండే ఛాన్స్ ఉంది. ఈ సమీకరణాలన్నీ అంచనా వేసుకున్న తర్వాత పోటీకి దూరంగా ఉన్నారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనే ఆలోచనతో కేసీఆర్ టీఆర్ఎస్ ని బీఆర్ఎస్ గా మార్చారు. ఆ సమయంలో కేసీఆర్‌కు జాతీయ రాజకీయాల్లో కవితే కీలకంగా వ్యవహరించారు. జాతీయ స్థాయిలో బీఆర్ఎస్ కు ప్రచారం వచ్చేలా చేయడం లో కవితే కీలకంగా వ్యవహరించారు. తెలంగాణ జాగృతిని భారత జాగృతిగా మార్చారు. మరోవైపు కవిత బీఆర్ఎస్ తరపున కాకుండా.. తెలంగాణ జాగృతి తరపున రాజకీయ కార్యక్రమాలు చేపడుతున్నారు. మహిళల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్న జిఓ 3ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. తాజాగా అసెంబ్లీలో పూలే విగ్రహం కోసం బీసీ సంఘాలతో కూడా జాగృతి తరపునే సమావేశం నిర్వహించారు. లోక్ సభ ఎన్నికలు వస్తున్నందున అక్కడ నిలబడ బోయే అభ్యర్తి కోసం కూడా కసరత్తు చేయడం లేదు. దీంతో రాజకీయం విషయంలో కవిత తన సొంత బాటను ఎంచుకుంటున్నారన్న వాదన వినిపిస్తోంది. తానొకటి తలిస్తే దైవమొకటి తలచినట్లు స్వరాష్ట్రంలో ఓటమి చవిచూడటంతో కారు పార్టీ డీలా పడింది. ఈ క్రమంలో జాతీయ రాజకీయాల సంగతి పక్కన పెట్టినట్టే కనిపిస్తోంది. తెలంగాణలో అనుకూల ఫలితం వచ్చి ఉంటే కవిత ఎంపీగా పోటీ చేసేవారు. కేసీఆర్ నేషనల్ పాలిటిక్స్‌లో బిజీగా ఉండేవారు.. కవిత కూడా రాష్ట్ర రాజకీయాల్లో కనిపించేవారు. తాజా పరిణామాల్లో ఇప్పుడు మెదక్ నుంచి పోటీ చేయించడానికి కూడా కేసీఆర్ సిద్ధంగా లేరని అంటున్నారు. ఓటమి భయంతో కేసీఆర్ కూతుర్ని నిజామాబాద్‌లో పోటీ చేయించడం లేదని, దమ్ముంటే పోటీ చేయించాలని రేవంత్ రెడ్డి భద్రాచలంలో సవాల్ విసిరారు. బీఆర్ఎస్ – బీజేపీ మధ్య లోపాయికారిక ఒప్పందం ఉందని అధికార కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. లిక్కర్ స్కామ్ లో కవితని అరెస్ట్ చేయకపోవడానికి కూడా కారణం అదేనంటూ బలంగా వాదిస్తున్నాయి. ఇక అందులో భాగంగానే నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌కి మేలు చేకూర్చడానికి కవితని పోటీలో ఉంచడం లేదని అంటున్నారు. ఓ డమ్మీ క్యాండిడేట్ ని నిలబెట్టి, బీజేపీకి రహస్య మద్దతు ఇస్తారనే టాక్ నడుస్తోంని, దీన్ని రేవంత్ రెడ్డి హైలెట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

# ఆరూరి రమేశ్ ఇంటివద్ద హైడ్రామా

మేయిన్ పేజీ తరువాయి..

బిఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి, సారయ్య రంగంలోకి దిగారు. పార్టీలోనే ఉండాలంటూ ఆరూరికి నచ్చజెప్పేం దుకు ప్రయత్నించారు. ఆరూరి ససేమిరా అనడంతో ఆయనను తమతోపాటు తీసుకువెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో ఆరూరి అనుచరులు వారి కారుకు అడ్డంపడ్డారు. కొంతసేపు ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరువైపులా పోటాపోటీ నినాదాలు కొనసాగాయి. చివరకు ఆరూరితో సహా ఎర్రబెల్లి, సారయ్య సంఘటన స్థలంనుంచి నిష్క్రమించారు. ఆరూరిని జనగామలో ఉన్న హరీశ్ రావు వద్దకు తీసుకువెళ్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు ఆరూరిని బుజ్జగించి పార్టీలోనే కొనసాగించే బాధ్యతను హరీశ్ రావు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జనగామ జిల్లా పెంబర్తి దగ్గర ఉద్రిక్తత నెలకొంది. ఆరూరి రమేష్ ను ఎర్రబెల్లి హైదరాబాద్‌కు తీసుకెళ్తుండగా వాహనాన్ని బీజేపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. కారులోంచి ఆరూరిని లాగేందుకు ప్రయత్నించారు. దీంతో బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. ఈ తోపులాటలో ఆరూరి రమేష్ చొక్కా చినిగిపోయింది. ఇరు పార్టీల కార్యకర్తలు పోటాపోటీ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డితో ఆరూరి రమేశ్ ఫోన్లో మాట్లాడారు. తనను ఎవరూ బలవంతంగా తీసుకెళ్లడు లేదని.. వ్యక్తిగత పనిమీద వెళుతున్న మాట్లాడి వస్తానని కిషన్ రెడ్డికి రమేశ్ సమాధానం ఇచ్చారు. అనంతరం అక్కడి నుంచి ఎర్రబెల్లి దయాకర్ వాహనం ఎక్కి రమేష్ వెళ్లిపోయారు. మంగళవారం హైదరాబాద్ లో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసిన ఆరూరి..ఇవాళ పార్టీకీ రాజీనామా చేసేందుకు సిద్దమై ప్రెస్ మీట్ పెట్టారు. ఈలోపు అక్కడికి చేరుకున్న ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి పార్టీలోని ఉండాలని నచ్చజెప్పేందుకు ప్రయత్నించడంతో డ్రామాకు తెరతీసారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఆరూరికి ఫోన్ చేసి పార్టీలోనే ఉండాలని కోరారు. మరోవైపు అక్కడ ఉన్న బీఆర్ఎస్, బీజేపీ నేతలు పోటాపోటీగా నినాదాలు చేశారు. 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి వర్ధన్నపేట ఎమ్మెల్యే గా గెలిచిన ఆరూరి రమేశ్ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు చేతిలో ఓడిపోయారు. ఉమ్మడి వరంగల్ రాజకీయాలను ప్రభావితం చేయగలిగిన ఎస్సీ నేతగా రమేశ్‌కు గుర్తింపు ఉంది. ప్రస్తుతం బీఆర్ఎస్ వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగానూ కొనసాగుతున్నారు. ఓటమి తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ బలహీనపడుతుండటంతో పార్టీ మారాలని నిర్ణయించుకున్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పార్టీ మార్పు వార్తలపై ఉత్కంఠ వీడింది. కేసీఆర్‌తో సమావేశం అనంతరం తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని ఆరూరి రమేష్ ప్రకటించారు. ముఖ్యంగా తాను బీజేపీ అగ్రనేత అమిత్ షాను కలవలేదని చెప్పారు. బుధవారం ఉదయం మీడియా సమావేశం నిర్వహించి బీజేపీలో చేరాలని ఆరూరి రమేష్ భావించారని వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. కానీ ఇంతలోనే అక్కడికి చేరుకున్న బీఆర్ఎస్ నేతలు ఆరూరికి నచ్చజెప్పారు. అంతేకాకుండా ఆరూరి రమేష్‌ను వెంటబెట్టుకుని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఇంటికి చేరుకున్నారు. కేసీఆర్‌తో సమావేశం అనంతరం ఆరూరి రమేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను మంగళవారం బీజేపీ అగ్రనేత అమిత్ షాను కలవలేదని తెలిపారు. అలాగే తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని స్పష్టం చేశారు. తనను ఎవరూ అడ్డుకోలేదని చెప్పారు. అలాగే తనను ఎవరూ కిడ్నాప్ చేయలేదని వర్ధన్నపేట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ చెప్పారు. జూబ్లీహిల్స్ నందినగర్ లోని కేసీఆర్ నివాసానికి చేరుకుని ఆయనతో భేటి అయిన తర్వాత ఆరూరీ రమేష్ మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కెసిఆర్ ను కలిసేందుకు పార్టీ నేతలతో పాటు హైదరాబాద్ వచ్చానని ఆయన తెలిపారు. తాను బిజెపిలో చేరుతున్నానని వస్తున్నవార్తల్లో వాస్తవం లేదన్నారు. అంతకుముందు ఉదయం ఆరూరి రమేశ్ ఇంటి వద్ద హైడ్రామా చోటుచేసుకుంది. బిజేపీలో చేరేందుకు నిర్ణయించుకుని.. ప్రెస్ మీట్ పెట్టేందుకు ప్రయత్నించిన ఆరూరిని బిఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి దయాకరరావు, ఎమ్మెల్సీ సారయ్య తమ కారులో ఎక్కించుకుని తీసుకువెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో ఆరూరి అనుచరులు వారి కారుకు అడ్డంపడ్డారు. కొంతసేపు ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరువైపులా పోటాపోటీ నినాదాలు కొనసాగాయి. చివరకు ఆరూరితో సహా ఎర్రబెల్లి, సారయ్య హైదరాబాద్ చేరుకుని కెసిఆర్ తో సమావేశమయ్యారు.

## హుస్నాబాద్‌లో తాగునీటికోసం రూ.5 కోట్లు

మొదటిపేజీ తరువాయి..

హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థినులను అడిగి వారి సమస్యలను పొన్నం అడిగి తెలుసుకోవడం జరిగింది. తమకు కాంపౌండ్ వాల్ తో పాటు, త్రాగునీరు, వీధి దీపాలు సమస్యలను ఉన్నాయని మంత్రి దృష్టికి విద్యార్థులు తీసుకొచ్చారు. వెంటనే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పక్కనే ఉన్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భవనం పూర్తయినప్పటికీ కాలేజీ ఎందుకు అందులోకి షిఫ్ట్ చేయలేదని అడిగారు. రేపే కాలేజీని డిగ్రీ కాలేజీ నూతన భవనం లోకి షిఫ్ట్ చేయాలని అధికారులకు, ప్రిన్సిపల్ కి ఆదేశాలు జారీ చేశారు. నూతన భవనంలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. హుస్నాబాద్ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో అనివేటి మండపం శంఖుస్థాపన చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఆలయ ప్రాంగణంలో అనివేటి మండపం శంఖుస్థాపన శిలన్యాస భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల వసతి గృహాన్ని మంత్రి సందర్శించారు. విద్యార్థినులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంపౌండ్ వాల్‌తో పాటు, వాటర్ ఫెసిలిటీ, స్ట్రీట్ లైట్స్ సమస్యలను మంత్రి దృష్టికి విద్యార్థినులు తీసుకెళ్లారు. వెంటనే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని మంత్రి పొన్నం ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పక్కనే ఉన్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భవనం పూర్తయినప్పటికీ కాలేజీ ఎందుకు అందులోకి షిఫ్ట్ చేయలేదని ప్రశ్నించారు.

## కేసీఆర్ పాలనలో దక్షిణ తెలంగాణ ఎడారి

మొదటిపేజీ తరువాయి..

దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానన్న మొదటి హామీనే అమలు చేయలేదన్నారు. బీఆర్ఎస్ మొదటి ఐదేళ్లలో మహిళా మంత్రి లేని రాష్ట్రం కాబట్టే వారి ఉసురు తగిలి కరువు వచ్చిందని వ్యాఖ్యలు చేశారు. అన్ని వర్గాలకు న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. చచ్చిన పాము లాంటింది బీఆర్ఎస్ పార్టీ.... ఎంపీ ఎన్నికల్లో ఈసారి ఒక్క సీటూ రాదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. కెసిఆర్ నిర్ణయాలతో దక్షిణ తెలంగాణ సర్వనాశనం అయ్యిందన్నారు. నల్గొండ మున్సిపాలిటీలో తాగునీటి సమస్యలపై రివ్యూ నిర్వహించారు. పానగల్ లోని తాగునీటి శుద్ధ కర్మాగారాన్ని పరిశీలించిన కోమటిరెడ్డి అధికారులకు సూచనలు జారీ చేశారు. ఏఊరికి వెళ్లినా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని చెప్పారు. మిషన్ భగీరథతో నీళ్లిచ్చామని చెప్పడం అబద్ధమన్నారు. డిండి, ఎస్ఎ÷--÷--బిసి పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేద కాదని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రతి రోజు నలుగురు నేతలు పార్టీ మారుతున్నారని..తర్వలో బీఆర్ఎస్ ఖాళీ అవుతుందన్నారు. అన్నివర్గాలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీనేనన్నారు. మహాత్మాగాంధీ వర్సిటీలోని ఖాళీలను త్వరలో భర్తీ చేస్తామని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇటీవల జరిగిన జాబ్ మేళాలో ఆరు వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని తెలియజేశారు. మే నెలలో నల్లగొండలో మరో జాబ్ మేళా నిర్వహిస్తామని చెప్పారు. నల్లగొండలో పలు అభివృద్ధి పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నల్లగొండను ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.

## కేసీఆర్ అత్యాశకు కాళేశ్వరం బలి

మొదటిపేజీ తరువాయి..

వెన్నెముక ఎంత ముఖ్యమో కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ కూడా అంతే ముఖ్యమని అన్నారు. వెన్నెముక విరిగిపోతే శరీరం ఎలా ఉంటుందో ఇప్పుడు కాళేశ్వరం పరిస్థితి కూడా అలాగే ఉందని పొంగులేటి అన్నారు. అపర మేధావి కేసీఆర్ సమస్యను చిన్నదిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎత్తిపోతల, తిప్పిపోతల అంటూ కాళేశ్వరం ప్రాజెక్ట్ వెన్నెముక అయిన మేడిగడ్డ బ్యారేజీ మొత్తం 22 పిల్లర్లలో దాదాపు 7 పిల్లర్లు 3 ఫీట్ల మేరకు కుంగిపోయాయని అన్నారు. ఈ విషయాన్ని ఎన్ఎస్డీఏ, కేంద్ర ప్రభుత్వ జల వనరుల నిపుణులు, మన ప్రభుత్వ నిపుణులు, రిటైర్డ్ ఇంజనీరింగ్ అధికారులు, మేధావులు, రైతు సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు, వివిధ పత్రికల ఎడిటర్లు, జర్నలిస్ట్ లు ఇలా ప్రజలు అందరూ ఏకరువు పెడుతున్నారని అన్నారు. ప్రజలు అత్యాశకు పోయారని ప్రజాతీర్పును కేసీఆర్ చులకన చేస్తున్నారని, తనకు ఓటు వేసినంత కాలం ప్రజలు మంచివారు, వ్యతిరేకంగా ఓటు వేస్తే మాత్రం ప్రజలకు తెలివి లేదు మూర్ఖులు అన్నట్లుగా కేసిఆర్ మాట్లాడుతున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పును ఆమోది స్తున్నామని ఈరోజు వరకు కేసీఆర్ నోటినుండి వెలువడిందా? ప్రజా తీర్పును ప్రశ్నించేలా కేసీఆర్ మాట్లాడడం ఎంత వరకు సమంజసం అన్నారు. కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోను కాపీ చేసి 400కు సిలిండర్ ఇస్తానంటే కూడా కేసీఆర్ హామీలను ప్రజలు నమ్మలేదని పొంగులేటి అన్నారు. మేడిగడ్డ తర్వాత అన్నారం సుందిళ్ల పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందని పొంగులేటి అన్నారు. కేసీఆర్ అవినీతి జబ్బు ఒక మేడిగడ్డకే పరిమితం కాలేదని.. అన్నారం సుందిళ్ళకు కూడా పాకిందని అన్నారు. తానే ఇంజనీర్, తానే డిజైనర్, తానే తాపీ మేస్త్రి అనే విధంగా వ్యవహరించారని కాళేశ్వరం కెసిఆర్ అవినీతి అహంకారానికి మూర్ఖత్వానికి నిదర్శనం అని విమర్శించారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ధారూర్ మార్చి 13 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గట్టెపల్లి గ్రామానికి చెందిన బ్యాగారి తులసి మరణించిన విషయాని తెలుసుకున్న అంబేద్కర్ యు-ంవజన సంఘం అధ్యక్షులు జోగు మురళి,ఒగ్లపూరం శామ్ శంకర్ గుండాలా జోగు లక్ష్మయ్య శ్రీనివాస్ అశోక్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**ధారూర్ మార్చి 13 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని క్యాచారం గ్రామానికి చెందిన పట్లోళ్ల కిష్టయ్య కుమార్తె వివాహం బుధవారం నాడు అనంతగిరిపల్లి లోని తేజ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,ఆయన వెంబడి ధారూర్ మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మండల పార్టీ సీనియర్ నాయకులు మున్నూర్రు సోమరం రాములు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్సింలు, పార్టీ సీనియర్ నాయకులు కన్నె పిచ్చయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు నర్సింలు,టి బాలరాజ్, పి,రామచంద్రయ్య, డీలర్ రవి, జి,నర్సింలు, కే, దస్తయ్య, అనిల్ కుమార్, ప్రభాకర్, బి.రాజు,ఎం, కిష్టయ్య. బి.యాదయ్య,జి, సురేష్,కే సాయన్న, కే.నరేష్, బి.దస్తయ్య, మహేందర్, బి.శంకర్, అంబయ్య, తదితరులు ఉన్నారు.

# విద్యా శాఖకు తక్షణమే మంత్రిని నియమించాలి




**మొయినాబాద్, మార్చి 13 (ప్రజా జ్యోతి):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా శాఖను పూర్తిగా గాలికి వదిలేసిందని మొయినాబాద్ మండల్ యూత్ ఉపాధ్యక్షుడు వడ్ల కాళిదాస్ చారి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ విద్యా శాఖకు తక్షణమే మంత్రిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడచినా ఇప్పటివరకు విద్యా శాఖకు మంత్రి లేక పోవడం దురదృష్టకరమని అన్నారు. విద్యార్థుల సమస్యలు కానీ, విద్యార్థులకు అవసరాలు గాని విద్యా శాఖకు మంత్రిని ఏర్పాటు చేయకపోవడం వల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయని ఆయన తెలిపారు. విద్యార్థుల సమస్యలను చెప్పుకోవడానికి విద్యాశాఖకు మంత్రిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు.

# అక్రమ కట్టడాల కూల్చివేత





**కీసర. మార్చి.13(ప్రజా జ్యోతి)** అక్రమ కట్టడాలపై అధికారులు మరోసారి కొరడా జులిపించారు. కీసర మండల పరిధిలోని చిర్యాల గ్రామపంచాయతీలో అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయని స్థానికులు కలెక్టరేట్ కార్యాలయంలో పిర్యాదు చేయగా దర్యాప్తు చేపట్టిన అధికారులు బుదవారం ఉదయం ఆరు గంటల నుండి ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్, గ్రామ పంచాయతీ రాజ్ అధికారులు కలిసి పోలీసుల భారీ బందోబస్తు మధ్య ముప్పై ఇండ్లను, ఇరవై బిల్డింగులు అక్రమ కట్టడాలను కూల్చివేశారు.

# ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

– ఎమ్మెల్యే మల్లారెడ్డి





**కీసర. మార్చి.13(ప్రజా జ్యోతి)** నాగారం మున్సిపాలిటీ 9వ వార్డు లోని విష్ణుపురి కాలనీలో స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకురా మల్లారెడ్డి సహకారం కాలనీ వాసుల సౌజన్యంతో 2,60,000రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన 24 సీసీ కెమెరాలను స్థానిక శాసనసభ్యులు చామకురా మల్లారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీస్ లతో సమానం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ స్థానిక కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు మోకు రేణుక జగన్ మోహన్ రెడ్డి,అన్నంరాజు లావణ్య శ్రీనివాస్,కొట్టె దివ్య దయాకర్ రావు,బదనాపురం శ్రీనివాస్, కౌకుట్ల అనంత్ రెడ్డి,బీజ్జ శ్రీనివాస్, సెక్టార్ %ూ×% నాగరాజు మరియు బి ర్ స్ పార్టీ అధ్యక్షులు తెళ్ళ శ్రీధర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్, మరియు కాలనీ వాసులు.పైళ్లమల్లారెడ్డి,కొత్తగోపాల్ రెడ్డి,చిన్నంరాజు సాయి నాధ్ గౌడ్ నంద కిషోర్ నాయుడు, వీరేషం గుప్తా, కృష్ణమాచార్యులు, శంకర్ రెడ్డి, సండ్లపురం అశోక్, కాకళ్ల శ్రీనివాస్, పాండురంగం, సాయికృష్ణ, ఉపేందర్, శ్రీను గౌడ్,ఉమేష్, చిలుకూరి ప్రసాద్, ఉపేందర్, వెంకట చారీ, అల్లూరి రాంబాబు, వెంకటేశ్వర్లు, జ్ఞానేశ్వర్, జ్ఞానేశ్వరి, నర్సింహా, నర్సింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి

– సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు

– ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతిపత్రం అందజేత



**నందిగామ, మార్చి 13(ప్రజాజ్యోతి):** ఫరూక్ నగర్ మండలంలోని గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, మల్టీపర్సన్ వర్కర్ విధానం రద్దు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, పమాద బీమా, ఇన్సూరెన్స్ తదితర నమస్యలు వరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలిసి సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్. రాజు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్స్, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె పకృతి వనాలు, వైకుంఠ ధామాలు తదితర పనుల్లో నిత్యం శ్రమిస్తూ గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలందిస్తున్నారు. వీరిలో అత్యధికులు దళితులు, బలహీన వర్గాలకు చెందిన పేద కార్మికులు. అటువంటి కార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లో గత 6 నుండి 7 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం వీరికి నెలకు రూ.8,500 ల వేతనాన్ని ఒక కార్మికుడికి చెల్లిస్తున్నది. ఈ వేతనంలో గ్రామ పంచాయతీలలో ప్రజల అవసరాల మేరకు అదనంగా కార్మికులను నియమించి పాత కార్మికుల జీతాలను అదనపు కార్మికులకు కలిపి పంచి ఇవ్వడంతో నెలకు రూ.3,500ల నుండి రూ.4,000లు మాత్రమే ఒక కార్మికునికి నెల వేతనం వస్తున్నది. చాలిచాలని వేతనాలతో అప్పులు చేసుకుని బతకాల్సిన పరిస్థితి రాష్ట్రంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి ఏర్పడింది. కావున తమరు జోక్యం చేసుకొని తక్షణమే 6, 7 నెలలుగా పెండింగ్లో ఉన్న బకాయి వేతనాలను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విడుదల చేయాలని, విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని, తమ ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించిన హామి ప్రకారం గ్రామ పంచాయతీ సిబ్బందినందరిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు లాంటి తదితర సమస్యలను గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్ళగలరని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ %డ% ఎంప్లాయిస్ యూనియన్ ( సిఐటి యు తరఫున తమరికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబు, గ్రామపంచాయతీ కార్మికులు జంగయ్య, మల్లేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటేందుకు సిద్ధం కావాలి

– బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్‌పల్లి, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి తరపున నాలుగు వందల లోక్ సభ సీట్లను సాధించే దిశగా కూకట్ పల్లి లోని ఫోర్మ్ టూ ఇంప్రూవ్ ద థింగ్స్ పేరిట కూకట్ పల్లి పిఎన్ఎం స్కూల్లో నిర్వహించబోయే కార్యక్రమానికి హాజరుకావాలని బుధవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆహ్వానించారు. సంస్థ నిర్వాహకులు. ఈ కార్యక్రమంలో భాగంగా మల్కాజిగిరి నియోజకవర్గంలో బిజెపి నేతలు జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి మరిన్ని సలహాలు సూచనలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక కోటేశ్వర రావు, వెలగ శ్రీనివాస్, రాజేశ్వర రావు, సాంబమూర్తి, సాయి కృష్ణ, స్వరూప్, వెంకటేష్, మల్లేశ్వరరావు, సత్య సాయి తదితరులు పాల్గొన్నారు.

### రెడ్డి కార్పొరేషన్‌కు చారిత్రాత్మకమైన

## నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

– హర్షం వ్యక్తం చేసిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్ పల్లి, మార్చి 13 (ప్రజా జ్యోతి ) :** రెడ్డి కార్పొరేషన్ తో పాటు 14 కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్న తెలంగాణ మంత్రిమండలి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, వీరికి సహకరించిన ఇతర పార్టీలకు రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. దీనికోసం గత ఎనిమిది ఏండ్లుగా అలుపెరుగని పోరాటం, కృషి చేసిన ప్రతి రెడ్డి బిడ్డకు రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి పిల్లలు కూడా చాలామంది పేదవారు ఉన్నారని, ఈ రెడ్డి కార్పొరేషన్ తో చాలావరకు సహాయపడుతుందని అన్నారు. త్వరితగతిన రెడ్డి కార్పొరేషన్ కు 5000 కోట్లు కేటాయించాలని శ్రీధర్ రెడ్డి కోరారు.

## సేల్స్ ప్రారంభించిన నథింగ్-2ఎ మొబైల్స్



**హైదరాబాద్, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** లండన్ కు చెందిన టెక్ కంపెనీ నథింగ్ ఆ ఫోన్-2ఎ ఫోన్ తీసుకు వచ్చినట్లు ఆ సంస్థ ప్రతినిధులు బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫ్లిప్ కార్ట్, క్రోమా, విజయ్ సేల్స్, ఇతర ప్రముఖ అవుట్ లెట్స్ లో కొనుగోలు చేయవచ్చని తెలిపారు. స్మార్ట్ క్లీన్, అడాప్టివ్ ఎన్ టీఎఫ్ఎస్ వంటి అనుకూలీకరణలతో, నథింగ్, మీడియా టెక్ లు 10 శాతం వరకు పవర్ వినియోగాన్ని తగ్గించాయని తెలిపారు.

## రత్నదీప్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**హైదరాబాద్, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రత్నదీప్‌లో వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. హైదరాబాద్ లో రత్నదీప్ నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్ లో పాల్గొన్నవారు మహిళల ఆరోగ్య ఉత్పత్తులపై తమ ఆలోచనలు పంచుకున్నారు. తద్వారా బహిరంగ చర్చ, మహిళా సాధికారతకు ఒక సురక్షితమైన వేదికను సృష్టించారు. రత్నదీప్‌లోని మొత్తం ఉద్యోగుల్లో 65 శాతానికి పైగా మహిళలే ఉన్నారంటూ, మహిళా సాధికారతకు తోడ్పడటంలో తమ అంకితభావాన్ని నొక్కి చెప్పారు. రత్నదీప్ ప్రతిచోటా మహిళల శక్తిని, స్థితిస్థాపకతను, విజయాలను కీర్తిస్తూ స్త్రీత్వ స్ఫూర్తిని చాటిచెప్పింది. మహిళలందరూ నడిపే దుకాణాన్ని ఏర్పాటుచేయడం ద్వారా రత్నదీప్ సమ్మిళితత్వానికి ఒక ఉదాహరణను సృష్టించింది.

## కురుమ యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయం

– ఇందిరమ్మ స్ఫూర్తి పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం

– యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గణపురం తరుణ్



**చేవెళ్ల మార్చి 13(ప్రజా జ్యోతి):** 16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని చేవెళ్ల మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గణపురం తరుణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ...ఇందిరమ్మ స్ఫూర్తితో రాష్ట్రంలో పాలన కొనసాగిస్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నరాన్నారు. అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా అందరికి చేయూత దొరుకుతుందన్నారు. కులమత బేధం లేకుండా అన్ని వర్గాలకు ప్రజలకు సమ ప్రాధాన్యం దక్కాలని సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ తీసుకున్న నిర్ణయం తెలంగాణ సమాజం స్వాగతిస్తుందన్నారు. కుర్మ కులస్తుల చిరకాల స్వప్నమైన కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరుణపడి ఉంటామని గణపురం తరుణ్ అన్నారు.

### గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్

## కార్పోరేషన్‌లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

– వి జగదీశ్వర్ గౌడ్





**శేరిలింగంపల్లి,మార్చ్13(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ చైర్మన్ ప్రకాష్ గౌడ్ నియమించిన పోస్టులకు సంబంధించిన నియామక పత్రాలను అందచేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్,టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ గా నల్ల సంజీవ రెడ్డి,వైస్ చైర్మన్ బి.కృష్ణ ముదురాజ్,జాయింట్ సెక్రటరీ ఎం.తిరుపతి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వి.వీరేందర్ గౌడ్,ఉపాధ్యక్షులు పి.దినేష్ రాజ్ ని తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ చైర్మన్ ప్రకాష్ గౌడ్ నియమించిన పత్రాలను బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ అధిష్టానం ముమ్మర చర్యలు తీసుకుంటుందని,అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ చైర్మన్ ప్రకాష్ గౌడ్ నూతన నియామకాలు చేపట్టారని శేరిలింగంపల్లి ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.

## ధూమపాన వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ




**హైదరాబాద్, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** ధూమ-పాన వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ధూమపానం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు వస్తాయని, ధూమపాన రహిత సమాజం కోసం స్వచ్ఛంద సేవా సంస్థలు కృషి చేయాలని ప్రభుత్వ చెస్ట్, జనరల్ ఆసుపత్రి ఎర్రగడ్డ శ్వాస కోస నిపుణులు డాక్టర్ వి.కార్తీక్ అన్నారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో టీసీసీ ఫ్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ అధ్యక్షత ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫలక్ నుమాలో ఎన్సిసి విద్యార్థులు ప్లకార్డులు చేతబోని ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.కార్తీక్ ధూమపానం వల్ల వచ్చే అనర్థాలపై ఏర్పాటు చేసిన సదస్సులో ప్రముఖ ఆయుర్వేద నిపుణులు డాక్టర్ హెచ్.చంద్రవౌళి, ప్రముఖ విద్యావేత్త మహమ్మద్ అక్తేర్ షరీఫ్ లతో కలిసి ప్రసంగించారు. ఈ సదస్సులో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.వసంతకుమారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఎల్ శశికళ, డాక్టర్ ఎ.గంగాధర్, డాక్టర్ డేవిడ్, పాతబస్తీ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షులు ఎస్ఆర్ కే.శాస్త్రి, మానవ హక్కుల సంఘం నిర్వాహక కార్యదర్శి షేక్ షరీఫ్ అలీ, కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ నగర ఉపాధ్యక్షులు కాశమణి శ్యామరాజ్ ముదిరాజ్, డాక్టర్ కేపీ హేమంత్ కుమార్, నవ భారత నిర్మాణం ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల హేమంత్, కో-ఆర్డినేటర్ అక్షిత్ పాల్గొని ప్రసంగించారు.

## భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ వర్ధంతి సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

– విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించండి

– పిడిఎస్ యు – పివైఎల్ సంఘ నాయకుల పిలుపు



**చేవెళ్ల మార్చి 13(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండల కేంద్రంలోనీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి సభల వాల్ పోస్టర్ ను పిడిఎస్ యు – పివైఎల్ సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ మాట్లాడుతూ... కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, ల 93 వ వర్ధంతి సందర్భంగా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీయాలని పిడి ఎస్ యు – పివైఎల్ సంఘాలుగా పిలుపునిస్తున్నమన్నారు. అదేవిధంగా మోడీ ప్రభుత్వ ఫాసిస్టు మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా,దేశ రైతాంగం పై బిజెపి ప్రభుత్వం జరిపిన కాల్పులను ఖండించాలని నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని పిడిఎస్ యు -పివైఎల్ సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులో అమరులైన భగత్ సింగ్ రాజ్ గురు శుఖ్ దేవ్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. 2024 మార్చి 15 నుండి 30 వరకు జరిగే భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతులను జిల్లావ్యాప్తంగా సభలు సదస్సులు నిర్వహించాలని దీనికి విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చేవెళ్ల డివిజన్ ఇంచార్జ్ కాడిగళ్ల ప్రవీణ్, పిడిఎస్ యు నాయకులు కొజ్జంకి జైపాల్, బుజ్జి శ్రీకాంత్, మల్లేపల్లి సురేష్, న్యాలట అశోక్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## టీఎఫ్ డబ్ల్యూజే-2024 డైరీని ఆవిష్కరించిన పి శ్రీనివాస్ రెడ్డి

– టీఎఫ్ డబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు సగరపు ప్రసాద్ కృతజ్ఞతలు



**హైదరాబాద్, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఫెడరేషన్ వర్కింగ్ జర్నలిస్ట్(టీఎఫ్ డబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు సగరపు ప్రసాద్ ఆధ్వర్యంలో రూపొందించిన-2024 నూతన సంవత్సర డైరీని రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ కమిషనర్ అడ్మినిస్ట్రేషన్ పి.శ్రీనివాస్ రెడ్డి బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్న సగరపు ప్రసాద్ కృషి అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా రీజనల్ డైరెక్టర్ కమిషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పి.శ్రీనివాస్ రెడ్డికి సగరపు ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటుహక్కు అనేది వజ్రాయుధంతో సమానం

– 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

– బిఎఎం డిగ్రీ కళాశాలలో ఓటు అవగాహన సదస్సు

– ముఖ్య అతిథిగా డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ సింగ్

**నందిగామ, మార్చి 13 (ప్రజాజ్యోతి):** అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలని షాద్ నగర్ డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ సింగ్ అన్నారు. బుధవారం నెహ్రూ యువకేంద్రం ద్వారా స్థానిక ఫెమినా మహిళా సేవా మండలి ఆధ్వర్యంలో షాద్ నగర్ %దీూవీ% డిగ్రీ కళాశాలలో "ఓటు అవగాహన సదస్సు కార్యక్రమం" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిథిగా షాద్ నగర్ డిప్యూటీ తహసీల్దార్ హాజరైన ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో ఓటు హక్కు అనేది వజ్రాయుధంతో సమానమని, దీనివల్ల ప్రజాస్వామ్యబద్ధంగా ఓట్లు వేసి నాయకులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు తప్పకుండా ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నీరటి మచ్చేందర్ మరియు అధ్యాపక బృందం ,మనివర్ధన్ రెడ్డి, శ్రీకాంత్,మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్యాన్‌కు ఉరేసుకొని యువకుని ఆత్మహత్య

**యాచారం, మార్చి 13 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లిలో ఓ యువకుడు ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడి తనువు చాలించాడు. వ్యవసాయ కూలీగా జీవనం కొనసాగిస్తున్న మృతుని తండ్రి దోసగుండాలు (55) బుధవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ నర్సింహారావు తెలిపిన వివరాల ప్రకారం దోస గుండాలు చిన్న కుమారుడు దోస శ్రీధర్ (24) విద్యార్థిగా ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. అయితే ఈ నెల 12న కుటుంబ సభ్యులు ఉదయం పనుల కోసం వెళ్లగా శ్రీధర్ ఇంట్లోనే ఉండిపోయాడు. అదే రోజు రాత్రి 8 గంటలకు కుటుంబ సభ్యులు ఇంటికి తిరిగివచ్చి చూడగా శ్రీధర్ ఫ్యాన్ కు చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శ్రీధర్ ఇటీవల నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కాకపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ వివరించారు.శ్రీధర్ ఇటీవల నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కాకపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ వివరించారు.

## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు

– కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కావలి బుగ్గ రాములు

– సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్

– ఆరుట్లలో శిథిలావస్థకు చేరిన ఇండ్ల పరిశీలన



**ఇబ్రహీంపట్నం, మార్చి 13 (ప్రజాజ్యోతి):** నియోజకవర్గంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అర్హులైన ప్రతి పేదవారికి ఆరు గ్యారంటీల పథకాల లబ్ధి చేకూర్చడానికి సిద్ధంగా ఉన్నారని మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షులు కావలి బుగ్గ రాములు, సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్ అన్నారు. మంచాలలో ఆరుట్లలో శిథిలావస్థకు చేరిన పేదల ఇండ్లను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల భాష ఆధ్వర్యంలో ఆ నాయకులు పరిశీలించారు. మంచాల మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కావలి బుగరాములు ముదిరాజ్, సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు అరు గ్యారంటీల సంక్షేమ పథకాల్లో ఒకటైన ఇండ్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి రూ. 5 లక్షలు, ఇంటి స్థలం లేని పేద ప్రజలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళు మంజూరు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మాట ఇచ్చి సంక్షేమ పథకాలు అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని గుర్తు చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి దాసరమోని రమేష్, జిల్లా నాయకులు నూకం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మురుగు నీటి శుద్ధి ప్లాంటును సందర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** అత్యాధునిక సాంకేతికత పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న మురుగు నీటి శుద్ధి ప్లాంటు వల్ల కాలుష్యం బారిన పడకుండా ప్రజలకు మెరుగైన ఫలితాలు అందించేందుకు కాలుష్య శుద్ధి ప్లాంటు ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో రూ. 400 కోట్లతో నిర్మిస్తున్న మురుగు నీటి శుద్ధి ప్లాంటును ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో పాటు ఫతేనగర్, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్లు ఎస్ టి పి ప్లాంట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్ మహానగరం ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎక్కడికక్కడ ఎస్ టి పి ప్లాంట్ల నిర్మాణం ఏర్పాటు కొరకు కూకట్ పల్లి నియోజకవర్గంలో దాదాపు రూ.400 కోట్లు నిధులు కేటాయించి అన్ని చెరువుల వద్దహప్లాంట్ల నిర్మాణానికి మాజీ మంత్రి కేటీఆర్ తో శంకుస్థాపన చేయించామని, బుధవారం ఆయా పనులు దాదాపు పూర్తి కావచ్చుయనిహాతెలిపారు. ఎస్ టీపీ పనులు అందుబాటులోకి వస్తే చెరువులో, నాలాల్లోకి మురుగు నీరు రాకుండా వాటి వ్యర్థాలను శుద్ధి చేసి మంచి నీటిని మాత్రమే విడుదల చేసేందుకు వీటి నిర్మాణం చేపట్టామని తెలిపారు. దీనివల్ల దోమలు నుంచి రక్షణ మరియు పర్యావరణ పరిరక్షణ హితమే ధ్యేయంగా ప్రజలు ఆరోగ్యంతో పాటు మేలు కలుగుతుందని అన్నారు. అలాగే వీటి నిర్మాణ విషయంలో ఏదైనా సాంకేతిక ఇబ్బందులు, నిధులు కొరత ఉన్న ఎడల తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫతేనగర్ లోని ఎస్ టి పి ప్లాంట్ వెళ్లే రోడ్డు మార్గం విస్తీర్ణం పెంచాలని సూచించారు. అలాగే కాముని చెరువు వద్ద స్థల సేకరణ కొరకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాల విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అఖండ మెజారిటీతో తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు. అదే విదంగాదే ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ప్రతి రోజూ ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి,హడివిజన్ అధ్యక్షుడు కంచి బిక్షపతి,హాఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీనగర్ డివిజన్‌లో నూతన భూగర్భ డ్రైనేజీ పనులకు శ్రీకారం

– కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు



**కూకట్ పల్లి, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** నూతన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ల పనులు బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కె పీ హెచ్ బి కాలనీ రోడ్ నెంబర్ 2 వద్ద 450ఎంఎం డయా పైప్ లైన్లు మరియు బాలాజీనగర్ విజయ దుర్గ సెంటర్ వద్ద 400 ఎంఎం డయా పైప్ లైన్ల పనుల కొరకు కొబ్బరికాయ కొట్టి స్థానిక కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాల దృష్ట్యా తరచుగా మురుగు పొంగి ప్రవహించడాన్ని నివారించడానికి భూగర్భ మురుగునీటి లైన్లను వేయుటకు పనులు ప్రారంభించారు అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మానేజర్ కుమారి వైష్ణవి, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ చౌదరి, సీనియర్ నాయకులు పవన్ కుమార్, సుభాష్ గౌడ్, ఆరోగ్య రెడ్డి, సిహెచ్ ప్రభకర్ గౌడ్, బడబందల భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం

– చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం

– పట్నం సునీతారెడ్డి, కాంగ్రెస్ నాయకులు,వికారాబాద్ జిల్లా పరిషద్ చైర్మన్

– శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల నమ్మకం నిలబెడుతం,అభివృద్ధికి కృషి చేస్తాం

– శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్





**కూకట్ పల్లి, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం అని,మీలో ఒక్కడిగా అడుగులో అడుగై నడుస్తామని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని వికారాబాద్ జిల్లా పరిషద్ చైర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్, కూకట్ పల్లి డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి పట్నం సునీత మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సిపాయిల పని చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా గెలుపుకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీని అందించి చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి, వైస్ చైర్మన్ బి.కృష్ణ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వి.వీరేందర్ గౌడ్, కూన సత్యం,శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, బాష్పక యాదగిరి, ఏకాంత్ గౌడ్, దండే శ్రీనివాస్ సందీప్ ముదిరాజ్, వెంకటస్వామి సాగర్, పరుశురాం, కచ్చిగాల రమేష్,దుర్గా రావు, బోడ అశోక్, భాస్కర్, మల్లికార్జున్, బసంత్ రాజ్, శివ, చందు, రెహ్మాన్, ముకయ్య, యూసఫ్, గోపి, శ్రీనివాస్, నాగుల మల్లేష్, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, రాజీ రెడ్డి, వెంకటేష్ యాదవ్, వెంకన్న, మహిళలు సునీత రెడ్డి, సంగీత, పార్వతి, భాషిపాక నాగమణి, విద్య కల్పనా, శిరీష సత్తుర్, అరుణ, సంగి, విజయ, శ్రీదేవి, ఆర్.లక్ష్మి, మనెమ్మ, శ్రీదేవి, లక్ష్మీ,వనిత తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల శ్రమను గుర్తించి విద్యార్థులు ఉన్నతంగా చదవాలి

– జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో పది విద్యార్థులకు ప్యాడ్లు అందజేత



**యాచారం, మార్చి 13 (ప్రజాజ్యోతి):** నందివనపర్తి జడ్పీ హైస్కూల్లో పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థులకు బుధవారం జై భీమ్ ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. యూత్ అధ్యక్షులు భూపతి భరత్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేయడంతో వారిని ప్రోత్సహించిన వారమవుతామని అన్నారు. విద్యార్థి భవిష్యత్తుకు పదవ తరగతి పునాది అని తల్లిదండ్రుల శ్రమను గుర్తించి విద్యార్థులు ఉన్నతంగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు. విద్యార్థులంతా పరీక్షల వేళ సెల్ ఫోన్ల వాడకాన్ని పక్కకు పెట్టి చదువుపై దృష్టి సాధించాలని విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకోగలుగుతారని విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని సూచించారు. ప్యాడ్ల పంపిణీకై సహకరించిన మరాఠీ యాదయ్య కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్, ఉపాధ్యాయులు, జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**దోమ,మార్చి 13(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులైన రామచంద్రారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపిన పరిగి ఎమ్మెల్యే వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# టంగుటూరు ఆత్మహత్యల కేసులో నిందితుల అరెస్టు

– వేధింపులు తాలలేక తాళిబొట్టు తాకట్టు పెట్టి ముడుపులు ముట్ట చెప్పిన వైనం

– ఐదు మంది పాత్రికేయులపై 420

అట్రాసిటీ పలు సెక్షన్ల కింద కేసు: ఇద్దరు అరెస్ట్ పరారిలో మరో ముగ్గురు



**చేవెళ్ల మార్చి 13 (ప్రజా జ్యోతి):** టంగుటూరు గ్రామంలో హృదయ విధారకరమైన ఘటనలో నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలం టంగటూరు గ్రామం నీరటి మనీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇద్దరిని రిమాండ్ కు పంపగా ముగ్గురు పరారీలో ఉన్నారు. రాజేంద్రనగర్ ఏసిపి మీడియా సమావేశం నిర్వహించి వివరాలను తెలియజేశారు. శంకర్పల్లి మండలం టంగుటూరు గ్రామంలో 2024 మర్చి 3న హృదయ విదారకమైన ఘటన చోటుచేసుకుంది.నీరటి రవి కుటుంబం జిఎస్ ఎన్ ఫౌండేషన్ లోని ఓ వ్యక్తిని నమ్మి డబ్బుకు ఆశపడి తనకు తెలిసిన వారిని అందులో చేర్పించి రెండు కోట్ల వరకు పెట్టుబడులు పెట్టించాడు. సంస్థ ఆ వ్యక్తి చేతులెత్తేశాడు. ఆనోట ఈ నోట విషయం బయటకు పొక్కడంతో పెట్టుబడి పెట్టిన వారు వేధింపులు ఎక్కువయ్యాయి. దీంతో గ్రామాన్ని వదిలి శంకర్పల్లిలో నివాసం ఉన్నడు. ఈ విషయం తెలిసిన 5 మంది స్థానిక రిపోర్టర్లు నీరటి కుటుంబ సభ్యులను 20 లక్షల రూపాయలు డిమాండ్ చేశారు. బాధితులను తన దగ్గర అంత డబ్బు లేదని ప్రాధేయపడ్డ 2024 ఫిబ్రవరి 19 తన భార్య పుస్తెలతాడు తాకట్టుపెట్టి 2 లక్షల 50 వేలు ఇచ్చాడు. తన భార్య మనీల పేరున గతంలో రావులపల్లి గ్రామంలో కొన్ని రెండు ప్లాట్లను అమ్మి 18లక్షలు సంస్థలో డబ్బులు పెట్టినా వారికి ఇచ్చారు. శ్రీను శ్రీనివాస్ మహేష్ ప్రవీణ్ శ్రీనివాస్ రెడ్డి రిపోర్టర్ల ఇన్వెస్టర్ల వేధింపులు భరించలేక ముగ్గురు పిల్లలను ఉరితీసి తను ఉరేసుకున్న హృదయ విదారకమైన ఘటన రిపోర్టర్లు సభ్య సమాజం తలదించుకునేలా చేసింది. మార్గదర్శకమైన వృత్తిలో కొనసాగుతూ... తప్పు చేసిన వాడిని ప్రశ్నించాల్సిన పాత్రికేయులు పైసలకు కక్కృతిపడి ఓ కుటుంబం చావుకు కారణమై మార్గదర్శకమైన వృత్తికి మాయని మచ్చ మిగిల్చారు. నిందితులను చేవెళ్లకోర్టు హాజరు పరిస్థితి రిమాండ్కు తరలించారు. మరి కొంతమంది పల్లెలో ఉన్నట్టు తెలిపారు.

# ఉపాధి హామీ కూలీలకు వెంటనే పే స్లిప్పులు ఇవ్వాలి

– వ్యకాసం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య



**యాచారం, మార్చి 13 (ప్రజాజ్యోతి):** భవిష్యత్తులో ఉపాధి హామీ చట్టాన్ని తొలగించేందుకు బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు పి అంజయ్య అన్నారు. కొత్తపల్లిలో బుధవారం ఉపాధి హామీ పథకంలో కూలీలు నిర్వహిస్తున్న పనులు, వారి సమస్యలు అంజయ్య అడిగి తెలుసుకున్నారు. అంజయ్య మాట్లాడుతూ.. కూలీలు చేసిన పనికి వెంటనే పే స్లిప్పులు ఇవ్వాలని పదేపదే కోరినా చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లు ప్రభుత్వ తీరు ఉందని పని ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా పే స్లిప్పులు ఇవ్వడం లేదని క్రమం తప్పకుండా పే స్లిప్పులు ఇవ్వాలని నిబంధన ఉన్న ఎందుకు ఇవ్వడం లేదని అన్నారు. పే స్లిప్పులు ఇవ్వకపోవడంతో ఏడాదిలో ఒక కూలి ఒక వారం డబ్బులు కోల్పోతున్నారని అన్నారు. గతంలో కూలీలకు ప్రతివారం డబ్బులు వచ్చేవని ప్రస్తుతం నెలలు గడు–స్తున్నా డబ్బులు రాని పరిస్థితి నెలకొందన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి కూలీకి క్రమం తప్పకుండా పని కల్పించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి రూ. 800లు, ఏడాదికి 200 రోజులు పని కల్పనతోపాటు కూలీల ఇతర అన్ని సమస్యల పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కూలీలకు వ్యకాసం సభ్యత్వ నమోదులను అందజేశారు.

# కాంగ్రెస్ రాష్ట్ర ఇన్ ఛార్జ్ దీపాదాస్ మున్సిని కలిసిన ధరణికుమార్

**మౌలాలి, మార్చి 13, (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియో జకవర్గం ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆధ్వర్యం లో బుధవారం వినాయక్ నగర్ డివిజన్ కు చెందిన సీనియర్ నాయకుడు ధరణి కుమార్, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్ ఛార్జ్ దీపాదాస్ మున్సిని గాంధీ భవన్లో మర్యాద పూర్వకంగా కలిశారు.ఆమె, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ గా నియమితులైనందుకు హార్థిక శు భాకాంక్షలు తెలి యజేశారు. ఈ సందర్భం గా ధరణి కుమార్ మాట్లా డుతూ..ఎన్నికల సమ యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ హామీలన్ని సీఎం రేవంత్ రెడ్డి నాయ కత్వంలో కాంగ్రెస్ ప్రభు త్వం దశల వారీగా అమ లు చేస్తుందన్నారు. సంక్షేమ పథకాలు చేరువ కావడంతో ప్రజలంతా కాంగ్రెస్ కు ఎల్లవేళలా తమ సంపూర్ణ మద్దతును ఇస్తున్నారని తెలిపారు. అతి త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మల్కాజిగిరి, మెదక్ ఎంపీ స్థానాలతో పాటు అత్యధిక స్థానాల లో కాంగ్రెస్ అభ్యర్థులే ఘన విజయం సాధిస్తా రని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం



**తోగుట మార్చ్ 13 (ప్రజా జ్యోతి):** రాజకీయంగా .సామాజికంగా.ఆర్థికంగా వెనుకడి ఉన్న ముదిరాజ్ లకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు.సిద్దిపేట జిల్లా ముదిరాజ్ జర్నలిస్టు జిల్లా కార్యదర్శి ఉల్లెంగాల సాయి కుమార్ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా అయన మాట్లాడుతూ ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ముదిరాజ్ లతరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికల కోసంమే కార్పొరేషన్ డ్రామా



**చిన్నకోడూర్,మార్చి 13 ( ప్రజాజ్యోతి): ఆరు** గ్యారంటీలంటూ మభ్యపెట్టి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల కోసం కార్పొరేషన్ డ్రామాలు తీసుకొచ్చాడని.ఈసందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతు ఒక్క రూపాయి కూడ కేటాయింపులు లేకుండ ఉత్త కార్పొరేషన్ లు పెట్టి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడని అన్నారు.ప్రతి ఎకరాకు సాగు నీరు ఇస్తానని రైతులకు నమ్మ పలికి నాడు పంటలుఎండిపోతున్నపట్టించ్చుకొని రేవంత్ రెడ్డి ప్రజలు మరోసారి మోసపోయే పరిస్థితిలో లేరని అన్నారు.డిసెంబర్ 9న రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాన్నన్న రేవంత్ రెడ్డి రుణమాఫీ ఊసే ఎత్తడం లేదని అన్నారు.ప్రస్తుత కార్పొరేషన్ లు కూడ చెర్మెన్ పదవుల కోసమే తప్ప ప్రజలకు మేలు చేయడానికి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చుంచు రమేష్ ,కుమార్ పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగినిల పనితీరు ఆదర్శనీయం

## – జిల్లా అదనపు కలెక్టర్ రమేష్



**ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి ,మార్చి 13,** జిల్లాలో మహిళా ఉద్యోగినిల పనితీరు ఆదర్శనీయమని, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్ పేర్కొన్నారు.బుధవారం జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి , అడిషనల్ ఎస్పీ మహేందర్, డిఆర్ఓ పద్మశ్రీ, డిప్యూటీ డిఎం.హెచ్వో, విజయ నిర్మల టీఎన్జీవో అధ్యక్షులు నరేందర్, ఎస్సీ అభివృద్ధి అధికారిని విజయలక్ష్మి జిల్లా సహకార అధికారిని కరుణ, మెప్మా పీడీ ఇందిర, ఇమ్యునైజేషన్ అధికారి మాధురి, డిఎం ఆర్టిసి సుధ సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏటా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటామని, అనివార్య కారణాలవల్ల ఈ కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించుకోవడం జరిగిందని చెప్పారు మహిళలు ఆర్థిక పెట్టుబడి తో పాటు విద్య, ఉన్నత విద్య, ఆరోగ్యపరంగా పెట్టుబడులు పెట్టి సమగ్ర అభివృద్ధి చెందాలన్నారు జిల్లాలో మహిళా అధికారుల సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో వెళుతుందన్నారు. బాలికలను తల్లిదండ్రుల క్రమశిక్షణ తో పెంచాలని బాలికలకు ఉమ్మడి కుటుంబాల మానవతా విలువలు నేర్పించాలని విద్యార్థి దశ నుంచి కంటికి రెప్పలా తల్లిదండ్రులు కాపాడుకోవాలని, బాలికలు గాని మహిళా ఉద్యోగులు గాని రాత్రి ప్రయాణాలు చేసేటప్పుడు ఆత్మరక్షణకై భద్రత మేరకు పోలీసు వారి సహాయం తీసుకోవాలని మహిళలు, బాలికలు ఆత్మరక్షణకై ప్రమాదకరమైన పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొనడానికి ఆత్మవిశ్వాసం కలిగి ఉండటం కంటే శక్తివంతమైన ఆయుధం మరొకటి లేదని చెప్పారు.

**ఇంట గెలిచి రచ్చ గెలవాలి**

అనే నినాదంతో మహిళలు సహనంతో వ్యవహరిస్తే కుటుంబాలు బలపడతాయని చెప్పారు. తద్వారా కుటుంబ సమస్యలను అధిగమించవచ్చని అన్నారు. మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి: సాధ్యపడుతుందని కొనియాడారు.సంస్కారం భావితరాలను అందించడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమన్నారు. మహిళలతో సృష్టి మనుగడ సాధ్యమవుతుందని వారిపై వివక్షత లేకుండా అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ మహిళలను రక్షించడానికి షీ టీమ్స్ ఎల్లవేళలా పనిచేస్తాయని ఎటువంటి విపత్కర పరిస్థితి ఏర్పడిన పక్షంలో (100 ) నెంబర్ కి ఫోన్ చేసి వారు రక్షణ పొందాలని, పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని వివరించారు . పోలీస్ శాఖలో సముచిత స్థానాలలో మహిళలే అధికంగా ఉన్నారని మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ చూపించిన మహిళా ఉద్యోగినులకు శాలువాలు మెమొంటోలతో సత్కరించారు. ఆర్టీసీ డిఎం సుధ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగినిల ఆటల అలరించాయి.

### రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

## – రెడ్డి జెఏసి జిల్లా ఉపాధ్యక్షులు వట్టిపల్లి రాజిరెడ్డి





**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం పట్ల రెడ్డి జెఏసి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు వట్టిపల్లి రాజిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రెడ్డి జెఏసి పక్షాన సిఎం కు కృతజ్ఞతలు తెలిపారు. పేద రెడ్లు ఆర్థికంగా ఎదగడానికి రెడ్డి కార్పొరేషన్ ఉపయోగ పడుతుందన్నారు. బీద కుటుంబాల రెడ్లు ఇప్పటివరకు ఏ ఇతర కార్పొరేషన్ ద్వారా లబ్ది పొందలేదన్నారు. రెడ్డి కార్పొరేషన్ ద్వారా పేద రెడ్డిలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రెడ్డి కార్పొరేషన్ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు వట్టిపెల్లి రాజిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఉపాధ్యక్షులు వట్టిపల్లి రాజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పేద రెడ్లు ఆర్థికంగా ఎదగడానికి రెడ్డి కార్పొరేషన్ ఉపయోగ పడుతుందన్నారు. బీద కుటుంబాల రెడ్లు ఇప్పటివరకు ఏ ఇతర కార్పొరేషన్ ద్వారా లబ్ది పొందలేదన్నారు. రెడ్డి కార్పొరేషన్ ద్వారా పేద రెడ్డిలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రెడ్డి కార్పొరేషన్ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు వట్టిపెల్లి రాజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ మను చౌదరి



**హుస్నాబాద్, మార్చి 13 (ప్రజా జ్యోతి):** నూతనంగా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి బుధవారం హుస్నాబాద్ లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా నూతన కలెక్టర్ ను శాలువాతో సన్మానించి జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన హుస్నాబాద్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

# చిరుధాన్యాల పంటల సందర్శన



**జగదేవపూర్, మార్చి 13(ప్రజాజ్యోతి):** మండలంలోని ఆలీరాజ్ పేట గ్రామంలో కారిటాస్ ఇండియా ఉజ్జ్వల సౌజన్యంతో సాగు చేస్తున్న చిరుధాన్యాల (సజ్జ, జొన్న మరియు కొర్రలు) పంటలను మండల వ్యవసాయ అధికారి వసంతరావు సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. చిరుధాన్యాలు పోషక విలువలలో దాదాపు గోధుమలతో సరి తూగుతాయని, ఎక్కువ పీచు పదార్థాలు కలిగి ఉంటాయి కాబట్టి చిరుధాన్యాలు అరుగుదలకు, మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మంచిదని, అంతేకాక చిరుధాన్యాల్లో పిల్లలకు వృద్ధులకు కావలసిన పోషకాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ చిరుధాన్యాలు తక్కువ నీటితో మరియు పెట్టుబడితో పండుతాయని వీటికి చీడపీడలు కూడా తక్కువగా ఆశిస్తాయని తెలిపారు. కాబట్టి రైతులందరూ తప్పనిసరిగా కొద్దిపాటి విస్తీర్ణంలోనైన ఈ చిరుధాన్యాలు పండించుకొని ఆరోగ్యం మరియు ఆదాయం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్రీమతి శరణ్య మరియు చిరుధాన్యాలు సాగు చేస్తున్న రైతులు రాగుల కిష్టయ్య, కరుణాకర్, శ్రీహరి, కరుణాకర్ రెడ్డి మరియు రాములు పాల్గొన్నారు.

# లేబర్ ఇన్సూరెన్స్ ను సద్వినియోగం చేసుకోండి

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్



**దేవరకద్ర, మార్చి 13 (ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ తెలిపారు. బుధవారం ఆయన "ప్రజా జ్యోతి" తో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తప్ప మిగిలిన వారందరూ ఈ పథకానికి అర్హులని, 18 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరు పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు జత చేసి బ్యాంకులో చాలన్ కట్టి లేబర్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఒక్కసారి 110 రూపాయలు చెల్లిస్తే, ఐదు సంవత్సరాల వరకు ఎలాంటి డబ్బులు చెల్లించనవసరం లేదని వివరించారు. సహజ మరణం చెందితే లక్ష 30 వేల రూపాయలు, ప్రమాదవశాత్తు మరణిస్తే 6 లక్షల రూపాయలు, ఆడపిల్ల పెళ్లికి 30 వేలు, ఆడపిల్ల ప్రసవానికి 30 వేలు, పాలసీ దారునికి సంవత్సరం తర్వాత ప్రమాదవశాత్తు 50 శాతం అంగవైకల్యం ఏర్పడితే రెండున్నర లక్షలు, వంద శాతం ఏర్పడితే 5 లక్షల రూపాయలు చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కార్పొరేషన్లలో కుమ్మరులకు దక్కని చోటు

### - ఆర్థికంగా వెనుకబడడమే గుర్తింపు లేకపోవడానికి కారణం
### - సమాజంలో వ్యక్తి పుట్టినప్పటి నుండి మట్టిలో కలిసే వరకు కుమ్మరి కుండ అవసరమే



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చ్ 13** మనిషి పుట్టుక నుండి మట్టిలో కలిసే వరకు కుండ లేనిది ఏ పని చేయరాదు చేయలేరు, అలాంటి కుండలు చేసే వారికి సమాజంలో గుర్తింపు లేకుండా పోయింది. రాజకీయ నాయకులైన, సామాన్య వ్యక్తులైన, ఉద్యోగులైన ఎవరైనా కుండ గురించి తెలియని వారు లేరు అంటే అతి యో శక్తి కాదు, అయినప్పటికీ రాజకీయ నాయకులు మాత్రం 16 కులాలకు కార్పొరేషన్లు కేటాయించి కుమ్మర కులస్తులకు కార్పొరేషన్ కేటాయించకపోవడం కుమ్మరులను అవమానించినట్లే అవుతుందని పలువురు పేర్కొంటున్నారు. మనిషి పుట్టినప్పుడు మాయమంత నుండి మృతి చెంది కాటిలో కాల్చేటప్పుడు సైతం ఆ కుండతో నీరు పోసే దహన సంస్కారాల నిర్వహిస్తారు. అంతటి ప్రాముఖ్యత గల కుండలు తయారు చేసే కుల వృత్తి చేసే కుమార్లకు కార్పొరేషన్ ను ఏర్పాటు చేయకపోవడం అన్యాయమని పలువురు కుమ్మరులు పేర్కొంటున్నారు. వివిధ కులాలకు మూడు రకాలుగా విభజించి, ఆర్థికంగా వెనుకబడిన తరగతులు, మూడు ప్రత్యేక కార్పొరేషన్లు, ఏ ఒక్క దాంట్లో కుమ్మరులను చేర్చకపోవడం కుమ్మర్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవమానించినట్లేనని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా తమకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలంగాణ కుమారులు కోరుతున్నారు. మంత్రి మండలి ఆమోదించిన కార్పొరేషన్లు 1.ముదిరాజ్ కార్పొరేషన్, 2.యాదవ కుర్మా కార్పొరేషన్, 3.మున్నూరు కాపు కార్పొరేషన్, 4.పద్మశాలి కార్పొరేషన్, 5.పెరిక (పురగిరి క్షత్రియ) కార్పొరేషన్, 6. లింగాయత్ కార్పొరేషన్, 7. మేర కార్పొరేషన్, 8. గంగపుత్ర కార్పొరేషన్, ఆర్థికంగా వెనుకబడిన తరగతులు, 9. ఈబీసీ ల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు, 10. ఆర్య వైశ్య కార్పొరేషన్, 11. రెడ్డి కార్పొరేషన్, 12. మాదిగ ,మాదిగ ఉప కులాల కార్పొరేషన్, 13. మాల ,మాల ఉప కులాల కార్పొరేషన్, మూడు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు, 14.ఆదివాసీ కార్పొరేషన్ (కొమురం భీం), 15.సంత్ సేవాలాల్ లంబాడీ కార్పొరేషన్, 16.ఏకలవ్య కార్పొరేషన్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా కేటాయించింది. మమ్మల్ని గుర్తించి మాకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. ( కామారెడ్డి కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు రాములు ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కులాలకు కార్పొరేషన్ కేటాయించి మా కులానికి కార్పొరేషన్ కేటాయించకపోవడంతో మా కులం అభివృద్ధి ఇప్పటికే వెనుకబడిపోయింది ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మా కుమ్మర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి మేము ఆర్థికంగా ఎదగడానికి సహకరించాలి.

# స్పెల్లింగ్ బీ విజేతలకు సైకిళ్లు పంపిణీ చేసిన కాకతీయ విద్యాసంస్థల అధినేత

- విద్యార్థుల ప్రతిభ వెలికి తీసేందుకు క్విజ్ పోటీలు
- విద్యార్థులకు శారీరక దృఢత్వం కోసం క్రీడా పోటీలు
- మండల కేంద్రంలో కార్పొరేట్ విద్య
- 2024-25 విద్యా సంవత్సరం నుండి సీబీఎస్ఈ విద్యాబోధన
- చైర్మన్, కరెస్పాండెంట్ అవిర్నేని సుధాకర్ రావు





**జమ్మికుంట, మార్చి13( ప్రజా జ్యోతి):** జమ్మికుంట పట్టణంలోని స్థానిక కాకతీయ పాఠశాలలో గత నెల ఫిబ్రవరి లో నిర్వహించిన స్పెల్లింగ్ బీ విజేతలకు సైకిళ్ళని కాకతీయ విద్యా సంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా కాకతీయ విద్యాసంస్థల చైర్మన్, కరస్పాండెంట్ అవిర్నేని సుధాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి గత నెల ఫిబ్రవరి లో పాఠశాల ప్రిన్సిపాల్ వరాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ లో ప్రావీణ్యం పెంపొందించేందుకు విద్యార్థులకు స్పెల్ బి పోటీలను నిర్వహించామని తెలిపారు.. దీనితో విద్యార్థులలో పోటీ తత్వం పెంపొంది భవిష్యత్తులో విద్యా, ఉద్యోగాలకు ఏ విధంగా పోటీ ఉంటుందో ఇప్పటి నుండే విద్యార్థులు అలవర్చుకొని, దీనితో ఉజ్వల భవిష్యత్తు పొందడానికి ఏ విధంగా చదవాలో,ఏవిధంగా జ్ఞాపకశక్తి ని పెంపొందించుకోవచ్చునో ఇప్పటినుండే విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.. దీంతో పాటు 2024-25 విద్యా సంవత్సరం నుండి శ్రీ కాకతీయ పాఠశాలలో సీబీఎస్ఈ విద్య ను అందిస్తూ దేశ నలుమూలల నుండి ఉపాధ్యాయులను ఎంపిక చేసి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించుటకు ఏర్పాటు చేస్తున్నామని, అడ్మిషన్ ప్రక్రియ కూడా ప్రారంభించామని తెలిపారు... కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మండల కేంద్రంలోనే గత 33 సంవత్సరాలుగా విద్యను అందిస్తున్నామని తెలిపారు..అనంతరం స్పెల్లింగ్ బీ కార్యక్రమంలో 3 రౌండ్స్ తరువాత ప్రతి తరగతి నుండి ఒక్కరి చొప్పున విజేతలను ఎంపిక చేసి ఒక్కొక్కరికి సుమారు 5వేల విలువ చేసే సైకిల్ ని అందజేసినట్లు తెలిపారు...9వ తరగతి నుండి నాగపూరి రిషి ప్రియ,8వ తరగతి నుండి పంజల అభిజ్ఞ,7వ తరగతి నుండి బేరి హర్షిత్,6వ తరగతి నుండి చేరాల కృతికా,5వ తరగతి నుండి గుర్రపు మనోహర్ లు స్పెల్ బి విజేతలుగా నిలిచి సైకిల్ గెలిపొందరని తెలిపారు..అనంతరం పాఠశాల విద్యార్థులందరికీ ఫిబ్రవరి నెలలో వారం రోజులపాటు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకి షీల్డ్స్, మెడల్స్, ఇతర బహుమతులు విద్యార్థులకు అందజేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వరాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# కాలిపోయిన ఇల్లును పరిశీలించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఉదయశ్రీ



**కాల్వ శ్రీరాంపూర్,( ప్రజా జ్యోతి ), మార్చి 12** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన లాటుకూరి లక్ష్మయ్యకు చెందిన పూరిల్లు ఇటీవల ప్రమాదవశాత్తు కాలిపోయింది ఇల్లు కాలిపోయి నిరాశయులైన భాదిత కుటుంబాన్ని రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఉదయశ్రీ మంగళవారం రోజున పరామర్శించారు కాలిన నష్టాన్ని అంచనా వేసి ఆర్థిక సహాయం కొరకు జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు ఆమె పేర్కొంది ఆమె వెంట వీఆర్ఏ సతీష్ తదితరులున్నారు

# పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు



**సిరిసిల్ల, మార్చి 13, (ప్రజాజ్యోతి):** ఎంపీహెచ్ఎస్ పెద్దూరు పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దళిత మోర్చా పట్టణ అధ్యక్షులు తుమ్మ విజయ్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను బహుకరించారు. కొంపల్లి శ్రీకాంత్ పాఠశాలకు నాలుగు సీసీ కెమెరాలు కూడా బహూకరిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఎస్ఎంసి చైర్మన్ జీవన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ కుమార్, గణేష్, రాజ్ కుమార్, మహేష్, కల్పన, వాణిశ్రీ, వీణ, ప్రమీల, రమాదేవి, ప్రణయ, స్రవంతి, నవ్య లక్ష్మీ పాల్గొన్నారు.